# జమీన్ రైతు


స్థాపకులు: నెల్లూరు వెంకటరామానాయుడుగారు    సంపాదకులు: నెల్లూరు శ్రీరామమూర్తి

Regn. No. H. NL. 13
స్థాపితం 1930
సంపుటి: 57  సంచిక: 25
20-6-1986
శుక్రవారం
12 పేజీలు: రూపాయి


# పాపం అలంకారానికే మంత్రిత్వాలు!

## మంత్రులకు నియమింపబడబోయే పిఎలు సిఐడిలా?

తెలుగుదేశం మంత్రులంటే లాలిన బ్రతుకని, వారు అన్యతంత్రులని వారి పదవులు అలంకారప్రాయమని జగమెరిగిన సత్యం. వారు పాదాభివందనాలు చేయాలి, పాదాలు నొక్కుకోవాలి, వలంటీర్లుగా వ్యవహరించాలి, పూరేగింపుల్లో ఎగరాలి, పిగిలి పూడుతూ డ్రిల్లుమాస్టరు

**మా ప్రత్యేక రాజకీయ విలేఖరి**

పని చేయాలి. పచ్చబొట్లు తొడుక్కోవాలి, పద్మాసనం పెట్టుకోవాలి, అన్నగారు మాట్లాడుతుంటే హహహా అనాలి, తలలాడించాలి.... ఇవన్నీ తెలుగుదేశం మంత్రులకు నిత్య కార్యక్రమాలుగా అలవాటై పోయాయి. వారికేకాదు శాసనసభ్యులు వగైరాలకు కూడా మామూలైపోయాయి. వారికి కోపం వస్తుందో ఏం పాపోగాని తెలుగుదేశం వారంతా బోహుకుం నరుకైపోయారు!

అదిపోనిండి; క్రమశిక్షణక్రింద చెలామణి అయిపోతున్నది. తెలుగుదేశీయులు కూడా తమకు పట్టిన కర్మకు అటు ఇటు చూచి గొణుక్కుంటున్నారనుకోండి! అంతకంటే ఘోరమైన విషయం అందరి మీద నిఘా: శాసనసభ్యులమీద, మంత్రుల మీద, ఇతర పదవుల్లో వున్నవారిమీద... ఒక్కరేమిటి అందరి 'రికార్డు' లు తయారు చేయిస్తారు, తమకు సరిపడకుంటే, తమకు రుచించకుంటే, తాము వైదొలగించుకోవాలనుకుంటే అటువంటి వారిని నిశ్శబ్దంగా గుట్టుగా పదచ్యుతుల్నిచేసి ఇంటికిపంపరు; వారిమీదవలబన్ని, అందులో ఇరికించి, అవమానపరచి ఆ పిమ్మట పదవినుండి తొలగిస్తారు. రష్యాలో ఏ పద్ధతి అమల్లో వుందని మనం అనుకొంటుండినామో ఆ నిశ్శబ్దపు నిరంకుశ, విధానాన్ని తెలుగుదేశం ఇప్పుడు ఇక్కడ అనుసరిస్తున్నది. రామారావు గాని, లేక చంద్రబాబుగాని, లేక సురొకరుగాని వారి ఇనుప పాదాలక్రింద నలిగిపోయే వారికి లేని బాధ. వానికి జోహుకుం చెప్పేవారికిలేని అవమానం, ఆత్మాభిమానాన్ని ఏనాడో వారికి తాకట్టు పెట్టుకన్నవారికి లేని దుగ్ధ ఇతరులకెందుకు చెప్పండి?

ఇంతకంటెకూడా శోచనీయమైన విషయం అధికార్లవద్ద తెలుగుదేశం శాసనసభ్యులకు కూడా విలువలేదు; లేకపోవడం కాదు లేకుండా చేశారు. కుంటి జవాను కూడా వారంటే లెక్కచేయడంలేదనుకోండి! ప్రజలకు ఏమీ చేయలేక వారి వద్ద పరువు పోగొట్టుకుంటూ, అధికార్ల వద్ద అవమానపడుతూ మానసికంగా వాళ్ళుపడే వేదన అంతా ఇంతా కాదు! శాసనసభ్యులేమిటి. జిల్లాలలోని అధికార్లు మంత్రులను లెక్కచేస్తుంటేగదా! అధికార్ల ఈ నిర్లక్ష్యానికి కారణం తమ వైఖరికి ముఖ్యమంత్రి మద్దతు వుండడమేనంటారు. రాష్ట్రంలో వుండేది ప్రజాప్రతినిధుల పాలనకాదు; అధికార్లరాజ్యం అనే పేరు వచ్చేసింది. ముఖ్యమంత్రికి అధికార్లమీదవున్న నమ్మకం, విశ్వాసం ప్రజాప్రతినిధులమీద లేకపోవడమే రాష్ట్రం అధికార రాజ్యం కావడానికి కారణమనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఎవరెన్ని అనుకున్నా, ఎవరెంతగా మొత్తుకున్నా ప్రయోజనంలేదు!

ఇప్పుడు కొందరు మంత్రులలోనే ముఖ్యమంత్రిపట్ల తీవ్రమైన అసంతృప్తి ఏర్పడిందంటున్నారు. అసంతృప్తికి ఇది మొదలుకాదు, దాదాపు పరాకాష్ట దశ అనవచ్చు. పాతసంగతేననుకోండి; రామచంద్రరావును పోలీస్ ఆఫీసరుచేత అవినీతి కార్యంపేరుతో పట్టించడానికి వెనుకాడని కర్కోటకుడు రామారావు. అవినీతిపరుల పట్ల నిర్దాక్షిణ్యంగా వ్యవహరించవచ్చు; కాని దానికి పద్ధతి వుంది. కేవలం పేరుకోసం ఇటువంటి అల్పమార్గాలు అనుసరిస్తుంటారు. ఇప్పుడు రామారావు కొందరు మంత్రుల మీద కన్నువేసి వున్నారట; వారి కార్యకలాపాలకు, వారి వునికి వ్యవహారాలను కనిపెడుతున్నారట. అటువంటి వారి జాబితాలో హోంమంత్రి వసంతనాగేశ్వరరావు, ఎక్సైజ్ మంత్రి కె. ఇ. కృష్ణమూర్తి, రవాణామంత్రి జానారెడ్డి, అనంతపురం మంత్రి రామచంద్రారెడ్డి మరో ఇద్దరు ముగ్గురు వున్నారట. వీరిని రామారావు ప్రస్తుతం తన మనుషులుగా నమ్ముతున్నట్లులేదు. అందువల్లనే సాధారణంగా పి.ఏ అను ఏ మంత్రికా మంత్రి తనకు ఇష్టంవున్న వారిని అడిగి వేయించుకుంటారు; ప్రభుత్వమూ దానికి కాదనదు; అది సాంప్రదాయం. కాని ప్రస్తుతం రామారావుగారు అనుమానమున్న మంత్రులందరికీ తాను ఏరి పిఏలను నియమించబోతున్నాడట; అంటే ఆ మంత్రులమీద వారు సి.ఐ.డి లుగా వ్యవహరించి, వారినిగూర్చి ఎప్పటికప్పుడు తనకు నివేదించాలనేది ఆయన వుద్దేశ్యం. ఇది వూసుపోక కబురులు కావు: ముఖ్యమంత్రి తీవ్రంగా ఆలోచిస్తున్న విషయం.

ఈ విధంగా తన సి.ఐ.డి లను ఆ మంత్రులకు పి.ఏ లుగా నియమిస్తే ఏమవుతుంది? వారు నిరసన తెలిపి వైదొలగుతారా? అంతసాహసానికి వారు పూనుకుంటారా? ఒకవేళ వైదొలిగితే దాని పరిణామం ఏ విధంగా వుండబోతుంది? మొత్తానికి తెలుగుదేశం పార్టీ వ్యవహారాలుకూడా బయటకు కనపడినంత ప్రశాంతంగా లేవని చెప్పవచ్చు! ★

కృష్ణమూర్తి
రామచంద్రారెడ్డి
జానారెడ్డి
నాగేశ్వరరావు
వగైరాలమీద
'ఒక కన్ను'


## పెడ్లు అమ్మబడును

నెల్లూరుకు దగ్గర రాత్రింబవళ్ళు ట్రాఫిక్‌వుండే ప్రధానమైన డబుల్ రోడ్డు నానుకొని 300 అంకణముల స్థలంలో 2500 కోళ్లను పెంచ డానికి అనువైన షెడ్లు, మేతకు రేకుల ఇల్లు, సర్వెంటు క్వార్టర్సు కలిగినది అమ్మబడును.

మంచినీరు, కరెంటు, ప్రతి అరగంటకు బస్ సౌకర్యంకలిగి గృహ నిర్మాణానికి కూడా అత్యంత అనుకూలమైనది.

వి. ఆర్. ట్రేడ్‌లింక్స్,
అత్తితోట అగ్రహారం :: నెల్లూరు
ఫోన్ : 6830

## జి.వి.ఆర్.ఆర్. జూనియర్ కళాశాల

సంతపేట :: నెల్లూరు
(పాత పెద్దాస్పత్రి ఎదురుగా)

ఇంటర్‌లో MPC, BiP, CEC, HEC. గ్రూపులలో అడ్మిషన్లకు దరఖాస్తులు కోరబడుచున్నవి దరఖాస్తులు స్వీకరించుటకు ఆఖరు తేదీ 10-7-1986 దరఖాస్తులు 16-6-86 నుండి రూ 6/- చెల్లించి ఆఫీసు నుండి పొందవచ్చును.

గమనిక : మా కళాశాల గత సంవత్సరం ఉత్తీర్ణత 41 శాతం కల్గియుండుట విశేషము.

కరస్పాండెంటు

## నెల్లూరు పురప్రజలకు సదవకాశము

కొత్త స్కూటర్లు, మోటారు సైకిళ్లు, మొపెడ్లు కొనాలనే కోరికైతే వుండి,

చేతినిండా డబ్బులేకపోవడమే సమస్య అయితే

ఆ చింత ఈరోజే మానండి! మా దగ్గరకురండి!

★

కొత్త స్కూటర్, మోటార్ సైకిల్
మొపెడ్లు కొనుగోలుకు
వాయిదాల పద్ధతిపై
ఆర్థిక సహాయం చేస్తున్నాం
ఈ సదవకాశాన్ని వినియోగించుకోండి!

★

ఇందూర్ ఆటోమొబైల్స్
శంకర అగ్రహారం :: నెల్లూరు
ఫోన్ : 6866

FINANCE EXCLUSIVELY FOR TWO WHEELERS

# 'నన్ను ఓడించిన వారికి గుణపాఠం చెప్పందే నిద్రపోను'!

వ్యవస్థీకృత సామర్థ్యానికి, క్రమశిక్షణకు బిజెపి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలుసుకొని వారిలో ఇవిరెండూ ఎంత ఉన్నత ప్రమాణాలలో వున్నాయో చూసే అవకాశం, మొన్న 14 తేది లభించింది. జిల్లా పార్టీ మహాసభల పేరుతో ఆ ఒక్కరోజు శ్రీ ఎం. వెంకయ్యనాయుడు నెల్లూరులో చేసిన ఆర్భాటం చూసినవారు ఔరా అనకుండా వుండలేరు.

ఉదయం కార్యకర్తల సమావేశం నుంచి, రాత్రి బహిరంగ సభవరకు జరిగిన ప్రతి కార్యక్రమం ఎంత పకడ్బందీగా, క్రమశిక్షణాయుతంగా జరిగాయో, అంతకంటే విజయవంతంగానూ ముగిగాయి.

ఉదయం 10 గంటలకు 'దీనదయాళ్ నగర్'గా నామకరణం జరిగిన కస్తూర్బా గ్రౌండ్సులో కార్యకర్తల సమావేశం. నిజానికది ఒక బహిరంగసభగానే వుర్ణింది. అదా, మగా జనం అంత పెద్ద సంఖ్యలో తరల్వారు. బి జె పి జాతీయ అధ్యక్షుడు శ్రీ ఎల్. కె. అద్వాని పతాకావిష్కరణచేసి, జ్యోతి వెలిగించడంతో కార్యక్రమం ప్రారంభమైంది. ఆవరణ

> **బి జె పి సభలో వెంకయ్యనాయుడు సవాల్**

మంతా చలవపందిళ్ళు వేశారు. మంచి నీళ్ళు, మరుగుదొడ్లతో సహా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా జరిగాయి. మధ్యాహ్నం 2-30 వరకు జరిగింది సమావేశం. అద్వానితోపాటు, రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ బంగారు లక్ష్మణ్, జిల్లా అధ్యక్షుడు శ్రీ దశరథరామరెడ్డి. బి. దత్తాత్రేయుడు, వై. పి. రంగారెడ్డి, యువమోర్చా తరపున శ్రీ శివరామరెడ్డి తదితరులు మాట్లాడారు. శ్రీ ఆంజనేయరెడ్డి రాజకీయ తీర్మానం ప్రతిపాదించారు. తద్వారా చర్చ. చివర్న శ్రీ వెంకయ్యనాయుడు ముగింపు ప్రసంగం, మధ్యమధ్యలో దేశభక్తి గీతాలాపనలు - సమగ్రంగా, తొటుపాటులేకుండా, ఆహ్లాదకరంగా జరిగిపోయాయి అన్నీ!

అది కాగానే, పెద్ద ఊరేగింపు, కొండవీటి చాంతాడంత లైన్లలో జనం. టౌనంతా చుట్టి, సాయంత్రం 5-30 ప్రాంతంలో వి. ఆర్. కాలేజి గ్రౌండ్స్‌కు చేరారు, అప్పటికే ఆవరణం నిండిపోయివుంది; వీరు ఇక రావడంతో క్రిక్కిరిసినట్టు కన్పించింది. రాత్రి 7 నుంచి, 9 వరకు జరిగింది బహిరంగ సభ,

—కొరవ 11 వ పేజీలో



నెల్లూరులో ఇటీవల జరిగిన ప్రపంచ పరిసరాల దినోత్సవ సభలో ప్రసంగిస్తున్న ఎస్. వి. ఎస్. ప్రసాద్, జె. వి. రెడ్డి, డాక్టర్ షేక్ కరీముల్లా, వి. మల్లికార్జున.

# 10 కొత్త హాస్టళ్లు, 7 సబ్ స్టేషన్లు!

జిల్లాకు కొత్తగా 10 వెనుకబడిన తరగతుల హాస్టళ్లు మంజూరైనాయి. అవి ఇవి- జలదంకి, బోగోలు, తోటపల్లిగూడూరు, కనుమూరు. చేజర్ల, చిట్టమూరు, పూలతోట, తడ, కలువాయి, చిల్లేరు, రెవిన్యూ మంత్రి శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి ఈ విషయం చెప్పారు.

చిల్లేరులో ఇప్పటికి హైస్కూల్ ఏర్పడలేదట. ముఖ్యమంత్రి సతీమణి స్వర్గీయ బసవరామ తారకం పేరుతో ఇక్కడొక హైస్కూలు పెట్టాలనే ప్రతిపాదన మాత్రం వుందట. అది అమలు జరిగితే, గిరిగితే, అప్పుడు హాస్టలు అవసర మౌతుంది కాబట్టి ఇప్పుడే మంజూరు చేయించారు మంత్రి. ముఖ్యమంత్రి దగ్గర 'క్రెడిట్' కొట్టేయడానికి ఆయత

> **నెల్లూరు సంగతులు**

పడ్తున్న ఈపాట్లకు, ఉదయగిరి తాలూకా అన్యాయమైపోయింది. నిజానికి ఈ హాస్టలు అక్కడ ప్రారంభించవలసి వుందట; మంత్రిగారు దాన్ని రద్దు చేయించి, దీన్ని మంజూరు చేయించారు. మంత్రి తలచుకోవాలేగాని. కాని పనేముంటుంది?

• • •

నెల్లూరుజిల్లాలో కొత్తగా 8 ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్స్ మంజూరైనాయి. అవి ఇవి- ఇన్కపాళెం, నెల్లూరు (పాత పెద్దాస్పత్రి దగ్గర) గండిపాళెం, బోగోలు, చేజర్ల, హసనాపురం. అంతకుముందే 7 ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్స్ మంజూరయినాయని వాటిపనులు జరుగుతున్నాయని రెవిన్యూ మంత్రి శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి చెప్పారు.

## ఎం. ఆర్. ఓల బదలీలు

జిల్లాలో మండలాధికార్లను పెద్దయెత్తున మార్పుచేశారు. మండలాధికారులేకాదు. డిప్యూటీ తాసిల్దార్లను గుమస్తాలనుకూడా చాలామందినే బదలీ చేశారు. ఇంత హఠాత్తుగా, ఏకబిగిన, ఇంతమందిని బదలీ చేయడానికి కారణమేమిటో మరి. బదలీల వివరాలివి-

కలెక్టరేట్ హుజూర్ హెడ్‌క్లర్క్ శ్రీ వి. వి. భాస్కరరావును దుత్తలూరు ఎం. ఆర్. ఓ గా నియమించారు. ఆయన స్థానంలోవున్న శ్రీ వై. రమణయ్య సెలవుపై వెళ్ళారు.

గూడూరు సబ్‌కలెక్టరాఫీసు సూపరింటెండెంట్ శ్రీ బి. కొండయ్యను ఓజిలి మండలాధికారిగా, అక్కడనుంచి శ్రీ బి. వి. రత్నంను కలెక్టరేట్ హుజూర్ హెడ్ క్లర్క్‌గా బదలీచేశారు. ముత్తుకూరు ఎం. ఆర్. ఒ. శ్రీ వి. నాగభూషణం, గూడూరు సబ్ కలెక్టరేట్‌కు బదలీ అయ్యారు. ఆయన స్థానంలో బోగోలు ఎం.ఆర్.ఒ శ్రీ డి.వి.ఎస్.పి విఠల్‌ను నియమించారు.

కావలి జి. పి. ఎ. శ్రీ టి. కృపానందరావు కొండాపురం ఎం. ఆర్. ఒ. గా వెళ్ళారు. అక్కడినుంచి శ్రీ ఎ. నారాయణస్వామిని బదలీచేసి, సూళ్ళూరుపేట స్పెషల్ డిప్యూటీ తాసిల్దారుగా నియమించారు; ఈ పదవిలోవున్న శ్రీ కె. సుందరరావును కావలి జి. పి. ఎ. గా నియమించారు.

-కొరవ 8వ పేజీలో

# జరిగితే 'జరుగుమల్లి'- తరలితే 'తర్లుపాడు'!

ప్రతి వూరునుండి వ్యాపారాది పనుల మీద, తరలి వెళ్ళడం జరుగుతుంటుంది.

కొందరు గ్రామాలను వదలి, వేరేచోట్ల నివాసం ఏర్పరచుకుంటారు. ఇట్లా వదలి వేసిన గ్రామాలను తమిళంలో పేచీయిల్లై (నోరులేని వూళ్ళు) అంటారు.

తరలి వెళ్ళడం, జరిగిపోవడం, పయనించి పోవడం అనే అర్థాలతో కొన్ని గ్రామాలు ఏర్పడ్డాయి. అవి పయనంపురం (నెల్లూరు తాలూకా) ఇక్కడివారు గ్రామాన్ని వదలి వేరేచోట స్థిరనివాసం ఏర్పాటు చేసుకున్నారు. ఊరు వదలి అందరూ పయనమై (ప్రయాణమై) పోయారు గనుక 'పయనంపురం' మైనది. భోగేశ్వరాలయమను పేర శివాలయం తప్ప మరేమీ లేవు.

### జరుగుమల్లి

(గూడూరు- కందుకూరు తాలూకాలు) నెల్లూరు జిల్లాలో కోట గ్రామ సమీపాన, ఒక జరుగుమల్లి; కందుకూరు తాలూకాలో మరొక జరుగుమల్లి అనే గ్రామాలున్నాయి. పల్లెకు మల్లి వికృతిరూపం- ఈ గ్రామాలవారు తరచు, పనులమీద వేరే గ్రామాలకుపోయి వస్తుండేవారట, అందువల్ల, జరిగిపోవుపల్లె, జరుగుమల్లిగా రూపుదాల్చింది.

### తర్లుపాడు (పొదిలితాలూకా)

ఇక్కడివారు తరచుగా వూరునుంచి

> **ఊరు-పేరు**
> వావింటపర్తి కృష్ణరావు

పనులమీద తరలి వెళ్తుండేవారట. అందువల్ల తరలుపాడుగా పేరుపడి. కాలక్రమేణా 'తర్లుపాడు' అయింది.

### యాడికి

అనంతపురం జిల్లాలో 'యాడికి' (ఎక్కడకు) అనే గ్రామం వుంది. తయనించేవారిని, తరలి వెళ్ళేవారిని, నిలువరించేసి యాడికి పోతున్నారు మీరు!

—కొరవ 11వ పేజీలో


స్థాపితము: 1978 ఫోను: 312

ఉన్నతవిద్యకు ఉత్తమ శిక్షణకు

**శ్రీ వివేకానంద విద్యానికేతన్**

(రెసిడెన్షియల్ హైస్కూలు)

కోవూరు. నెల్లూరు-524 137

- LKG నుండి 10 తరగతి వరకు విద్యాబోధన
- తెలుగు మాధ్యమం (మీడియం)
- సంస్కృతము, యోగాసనాలు, సూర్యనమస్కారములు, మరియు ధ్యానములో ప్రత్యేక శిక్షణ
- వైయక్తిక జాతీయశీల నిర్మాణానికి మానభ్యుదయ శిక్షణ (బాలవికాస్) సువిశాల ప్రాంగణము, ఆహ్లాదకరమైన ప్రేమానురాగాల వాతావరణము, పౌష్టిక శాకాహారము.

వివరములకు

ఆర్. మాలకొండయ్య B.A,.B.Ed.

కరస్పాండెంట్

ప్రాస్పెక్టస్ కొరకు రు 5/- యం. ఓ. చేయండి.

ప్రవేశమునకు ఆఖరు తేది జూన్ 301-986







10 తేది మద్రాసు వళ్ళువర్ కొట్టంలో జరిగిన ముద్దులకృష్ణయ్య శతదినోత్సవ సభలో రాధ, బాలకృష్ణ విజయశాంతి, రాఘవేంద్రరావు, నిర్మాత ఎస్. గోపాలరెడ్డి

# 'బూతులకృష్ణయ్యకాదు-ముద్దులకృష్ణయ్యే'

**శతదినోత్సవ వేడుకలో గోపాలరెడ్డి సమర్ధన!**

సినిమా ప్రపంచమొక పద్మవ్యూహం; దానిలోకి ప్రవేశించి నిలదొక్కుకోవడమే ఒక విశేషమైతే, పోరాడి, నెగ్గుకరావడం కొందరికే చేరువయ్యే అదృష్టం. అటువంటి అరుదైన అదృష్ట జాతకులలో, 'మన గోపాలరెడ్డి' ఒకరు. మూడుపదుల వయస్సులో, వెనుకముందు సినీపెద్దల అండ, ఆశీర్వాదాలు, పెద్దగా అనుభవమూ లేకుండానే, పరిశ్రమలో పాతుకపోయాడాయన. ఎం. ఎస్. రెడ్డి తర్వాత సినీ ప్రపంచంలో నెల్లూరుజిల్లాకు ఒక గుర్తింపు,గౌరవం తెస్తున్నది గోపాలరెడ్డే!

గోపాలరెడ్డి చిత్రాలు ఎంతగా వివాదాస్పద మౌతున్నాయో, అంతగానూ విజయవంతమౌతున్నాయి. ఆయ నతాజా సినిమా 'ముద్దుల కృష్ణయ్య' కూడా ఆ కోవకు చెందినదే! ఈ సినిమా శతదినోత్సవ సంబరం 10 తేది రాత్రి మద్రాసు, వళ్ళువర్ కొట్టంలో అర్భాటంగా జరిగింది. ముఖ్యమంత్రిగారి ముద్దుల కొడుకు బాలకృష్ణ పుట్టినరోజుకూడా ఇదే కావడంతో, ఈవేడుక మరింత శన్నుల పండువను సంతరించుకున్నది;

ముద్దుల కృష్ణయ్య 28 కేంద్రాలలో మూరురోజులు పూర్తిచేసుకున్నారట. వారానికి రెండుచిత్రాలు విడుదలై, వారం తిరగకమునుపే డబ్బాలు వెనక్కుపోయే నేటిపరిస్థితిలో, ఒక మధ్యతరగతి చిత్రం నూరురోజులాడటం విశేషమేకదా!

శతదినోత్సవం సినీభారతంలో కృష్ణుడనదగిన ప్రముఖుడు శ్రీ డి. వి. ఎస్.

**మా ప్రత్యేక విలేఖరి**

రాజు అధ్యక్షించారు. దర్శకముఖ్యుడు శ్రీ డి. వి. ఎస్. రాజు ముఖ్యఅతిధి. డాక్టర్ సి. నారాయణరెడ్డి ప్రధాన 'ప్రాసం'గికుడు; ఆయన ప్రసంగంకూడా ప్రాసలపూరితంగా వుండింది. మాటలపుట్ట, గణేశ్‌పాత్రో కామెంటరీ; కాకిగోల చేస్తున్న బాలకృష్ణ అభిమానులను చతురోక్తులతో నవ్వించి, సభకు అంతరాయం కలుగకుండా నిగ్రహింప చేశారాయన. లేకుంటే వారి రచ్చలో, సభ గోలెత్తిపోయివుండేది.

సభలో ఎక్కువ మాట్లాడింది, గోపాలరెడ్డే! తన చిత్రంపై పుట్టిన పుకార్లు, జరిగిన దుష్ప్రచారం తదితరాలన్నింటినీ ప్రస్తావిస్తూ సుదీర్ఘోపన్యాసం చేశారు. తన చిత్రాన్ని 'బూతుల కృష్ణయ్య' అని నిందించారని, అయితే ఇది పని గట్టుకుని పుట్టించిన అపప్రధే తప్ప నిజం కాదని అన్నారాయన.

బూతే సృష్టించాలనుకుంటే, అసభ్య నన్నివేశాలు, అర్ధనగ్న నృత్యాలు చిత్రీకరించివుండవచ్చు; కానీ నేనాపని చేయలేదు; కేవలం శ్లేషార్థంతో కూడిన మాటలుమాత్రమే పెట్టాము; సినిమాలో హీరో చదువురాని మొరటువాడు, పల్లెటూరివాడు; అతనిచేత మొరటుగా మాట్లాడిస్తేనే ఆపాత్రకు అందం అని సమర్థించారు గోపాలరెడ్డి. తనచిత్రం విజయానికి సహకరించిన దర్శకుడు కోడి రామకృష్ణ, హీరో బాలకృష్ణ, హీరోయిన్లు విజయశాంతి, రాధలకు పేరు పేరున కృతజ్ఞతలు చెప్పారు. గోపాలరెడ్డిలో ఈ సభ జరుగుతున్నంతసేపు, ఆనందపారవశ్యం తొణికిసలాడింది. సామాన్యుడుగా సినీ అరంగేట్రం చేసిన యువకుడాయన. ఇంత స్వల్పకాలంలో సాధించిన విజయాలు ఇంతింతగా కళ్ళఎదురుగా కనపడుతుంటే ఎవరికైనా సంతోషం పొంగుతుందికదా!

బాలకృష్ణ, కోడి రామకృష్ణ, తదితరులందరూ మాట్లాడారు. మెమెంటోలు ఇచ్చి పుచ్చుకోవడాలు షరా మామూలుగానే జరిగాయి. వాటితోపాటు సినీ జర్నలిస్టుల సంఘానికి గోపాలరెడ్డి మూడువేలు విరాళం అందజేశారు. ★

## మానవతా విలువలకు ఎత్తిన నివాళి

# ఆత్మ బంధువు

**చిత్రసమీక్ష**
**సి. నారాయణరావు**

ఈనాడు తెలుగుసినిమాలు హింసా ప్రవృత్తిని రెచ్చగొడుతున్నాయి. ప్రేక్షకుల్లో పగ, ప్రతీకారంవైపు ప్రేరేపిస్తున్నాయి. ఒకరిద్దరు దర్శకులు మినహా మిగతావాళ్ళ చిత్రాల ప్రధానాంశాలన్నీ ఇవే ఇలాంటి నిబిడాంధకార వాతావరణంలో ధారతీరాజాలాంటి దర్శకులు వేగుచుక్కలై మానవతా విలువలున్న ఆరోగ్యవంతమైన చిత్రాలను రూపొందిస్తున్నారు. ఆ తరహా గుబాళింపుగల చిత్రమే 'ఆత్మబంధువు'.

ఇది తమిళచిత్రానికి తెలుగుసేత. ఉత్తమ చిత్రంగా తమిళనాడులో బహుళ ప్రాచుర్యాన్ని పొందింది. కేంద్రప్రభుత్వ అవార్డునుకూడా గెల్చుకుంది.

తనవారికోసం అనాకారి. గర్భవతి అయిన ప్రేని పెళ్ళాడి, ఆమె శిశువుకు తండ్రియై, అపిల్ల ఆలనాపాలనా చూస్తూ, అగ్రామప్రజలకు పెద్దగా, తవతీర్పుతో అందరినీ అలరిస్తున్న ఆ "పెద్దన్న"ది మహోన్నత వ్యక్తిత్వం. ఆయనంటే ఆ ఊరి ప్రజలు ఎనలేని ప్రేమాభిమానాలను ప్రదర్శిస్తారు. ఆ గంభీరమైన మాటతీరు, ఆప్యాయత అందరిని సేదదీర్చేది. ఆ మంచిమనిషికి ఓ అమ్మాయితో స్నేహం ఏర్పడుతుంది. ఆ స్నేహం

—తరువ 11 వ పేజీలో

# ఉప్పులో నిప్పుగా వున్న శ్రీదేవి, జయప్రద

**మా మద్రాసు సినీప్రతినిధి**

బొంబాయి నుంచి వెలువడే ఒక ఆంగ్ల సినిమా పత్రికకు ఇచ్చిన ఇంటర్‌వ్యూలో "శ్రేయాయపు నాయికల వేషానికి నేను, కాస్త వయసున్న నాయికల వేషానికి జయప్రద సరిపోతాము" అందట శ్రీదేవి. అప్పట్నుంచి వీళ్ళిద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. "కృష్ణవేణి" చిత్రాన్ని జయప్రద హిందీలో నిర్మించాలనుకొని, హక్కులకోసం బెంగుళూరిలోని ఒక వంపిణీదారునికి కొంత అడ్వాన్సు చెల్లించిందట. ఈ విషయం తెలిసి శ్రీదేవి, మరో నిర్మాతద్వారా ఆ స్క్రిప్టు హక్కుదారునితో మంతనాలు జరిపి, జయప్రద అంగీకరించిన మొత్తానికన్నా తాను ఎక్కువ చెల్లించడానికి సిద్ధంగా వున్నట్లు ఆశ చూపించిందట. "ఇందువల్ల ఎవరికిలాభం? నేను ఆ పిక్చర్‌ని వదులుకునే పరిస్థితి కల్పించింది. తనకు తీసే స్తోమతలేదు. అసలు తెలుగు "కృష్ణవేణి"లో వాణిశ్రీ అంత అమోఘంగా నిర్వహించిన పాత్రను తాను చేయగలదా? "సిరిసిరి మువ్వ" లోనే చేసిన పాత్రను తను చేయగలదా? కాస్త సెక్సీగా దుస్తులు వేసుకుని నటించే శ్రీదేవి, ఒక ఇమేజ్ అంటూ వున్న నాతో సరితూగగలదా? ఆమె నాకు పోటీయా? ముమ్మాటికి హిందీ హీరోయిన్లలో 'నెంబర్ వన్' స్థానం నాదే," అంటుంది జయప్రద.

—తరువ 11వ పేజీలో


**Prof. డా. ఎ. జె. సెల్వపాన్యన్**
B.Sc., M.B.F.A.C.S., F.I.M.S.A., F.A.M.S.,
ORTHOPAEDIC AND HAND SURGEON
ఈ నెల 24, 25 తేదులలో వచ్చెదరు.
ఔట్ పేషెంట్ డిపార్ట్‌మెంట్ ఉ. 8 నుండి మ. 12 గంటల వరకు
పై డాక్టరును చూడగోరినవారు ఈక్రింది డాక్టరుగారిని సంప్రదించవచ్చు.
బి. సి. ఆసుపత్రి — డా. దేవరాజ్ పూల
నెల్లూరు-524 001. ఫోను : 3423. — M.S., F.A.C.T.M.,

**విక్రయించబడును**
నెల్లూరు వేదాయపాలెం రైల్వేస్టేషనుకు తూర్పుగా మునిసిపల్ లే-అవుట్ అప్రూవ్ కాబడిన, 46 అం. లెక్కను 30 ప్లాట్లు 43 అం. లెక్కను 30 ప్లాటు అమ్మకమునకు రెడీగాయున్నది. నెల్లూరు మునిసిపాలిటి లే-అవుట్ అప్రూవల్ నంబరు ఎల్. పి. నంబరు. 591/85 ఫైల్ నంబరు 12690/85/డి 5 ఆర్ ఓ సి. నంబరు 6523/జి ఎలక్ట్రిసిటి సౌకర్యముకూడా కలదు. కావలసినవారు -
ఫోను : 4960
శ్రీ వెంకటరమణ బిల్డింగ్స్
C/o. చంద్రయ్యనాయుడు
పొగతోట - నెల్లూరు.

# జిల్లావార్తలు

(5వ పేజీ కొరవ)

ఈ 8 రోజులు రోగులకు, వారి సహాయులకు ఉచిత భ 8 భోజనం ఏర్పాటు చేసారు. ప్రాంతీయ రాష్ట్రీయ స్వయం సేవక బృందంవారు వారితో సహకరించారు.

## దుగరాజపట్నం దగ్గర బ్రిడ్జికి 35 లక్షలు

దుగరాజపట్నం దగ్గర, బకింగ్‌హాం కెనాల్‌పై వంతెన నిర్మించడానికి 35 లక్షల రూపాయలు మంజూరు చేశారు రెవిన్యూ మంత్రి శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి ఈ విషయం చెప్పారు. ఈ బ్రిడ్జివల్ల దుగరాజపట్నంనుంచి శ్రీనివాసపురం తదితర తీర గ్రామాలకు రహదారి సౌకర్యం కలుగుతుంది. ఎంతోమంది జెస్తలకు సౌకర్యంగా వుంటుంది. మత్స్య శాఖ పరిశ్రమాభివృద్ధి క్రిందట ఈ నిర్మాణపు పని చేపడుతున్నారట.

## పట్టపగలు, నడివీధిలో కుకగొండలో హత్య

ఓ.కె.రి మండలానికిచెందిన కురుగొండ గ్రామంలో 14 తేదీ మధ్యాహ్నం ఒక దారుణహత్య జరిగింది. గడ్డి బలరామిరెడ్డి అనే రైతు పొలానికి అన్నం తీసుక వెళ్ళుతుండినాడట. ఈ లోగా కూరా రాలీజా అనే మరొక గ్రామస్థుడు ఎదురొచ్చి, కావాలని బలరామిరెడ్డిని తీకొని; అడిగేమనిఅడిగితే మెడమీద కత్తితో పొడిచాడట. దూరంనుంచి ఈ ఘోరం గమనించిన బలరామిరెడ్డి బంధువు, పుల్లంకల్లి మస్తానరెడ్డి (30) పరుగెత్తుకుంటూవచ్చి అడ్డంతియ తే, అతడి గుండెలపై కత్తిదించి, క్రిందకు దించాడట. అంతే, మస్తానరెడ్డి అక్కడికక్కడే చని పోయాడట. బలరామిరెడ్డి గూడూరు ఆస్పత్రిలో కోలుకొంటున్నారు. ఈ సంఘటన గ్రామస్తులందరి కళ్ళఎదుట, పట్టపగలు జరిగిందట. అందరూ నివ్వెరపోయి చూస్తుండినారేకాని, నివారించలేకపోయారని తెలుస్తూంది. కాలే హాత్యతర్వాత నిదానంగా అక్కడే కత్తి కడుక్కుని, నీళ్ళుత్రాగి మెల్లిగా నడచి వెళ్ళాడట. పోలీసులు ఇంకా అతన్ని పట్టుకోలేకపోతున్నారు.

## వింజమూరు హత్య

వింజమూరు సమీపంలోని బొమ్మరాజు చెరువు గ్రామంలో 10 తేది గంగపట్ల నరసింహులు (30) అనే యువకుడ్ని, అదే గ్రామానికి చెందిన కొందరు దారుణంగా నరికి చంపారట. నరసింహులు గ్రామంలో రెండెకరాల భూమి సాగుచేసుకుంటుండినాడట. అయితే కొత్త ఎం ఆర్ ఓ ఈ పొలానికి వేరే రైతుకు పట్టా ఇచ్చాడట. దానిపై కలెక్టరుకు ఫిర్యాదుచేస్తే అధికారులువచ్చి నరసింహుకే తిరిగి పట్టా ఇవ్వమని ఆదేశించి వెళ్ళారట. దీనితో ఆగ్రహించినవారు, నరసింహులును చంపారని ఆరోపణ పాపం అతనికి ఇద్దరు పసిక డుకు పేద కుటుంబం.

## సి. డబ్ల్యు. డి. ఉద్యోగులు

నెల్లూరు ఇర్రిగేషన్ సర్కిల్ ఉద్యోగుల సంఘానికి ఇటీవల ఎన్నికలు జరిగాయి. అధ్యక్షుడుగా శ్రీ బి. వెంకటేశ్వర రావు, ఉపాధ్యక్షులుగా శ్రీ కె సుబ్రహ్మణ్యం, శ్రీ డి. రాఘవేంద్ర రావు కార్యదర్శిగా శ్రీ వి. ఆదిశేషయ్య సహాయ కార్యదర్శిగా శ్రీ వి. శ్రీనివాసులురెడ్డి, కోశాధికారిగా శ్రీ బి. సత్య నారాయణ ఎన్నికైనారు.

*


## క్రొత్తఇల్లు బాడుగకు ఇవ్వబడును

నెల్లూరుకు సెంటర్లో జిల్లాపరిషత్ గెస్టుహౌసుకు ప్రక్కనే నూతనంగా నిర్మించిన అధునాతన భవనం బాడుగకు ఇవ్వబడును. 2 పెద్ద బెడ్ రూములు (బాత్ అటాచ్డ్) డ్రాయింగ్‌రూము, డైనింగ్‌హాలు. కిచెన్‌రూం. సిట్ ‌అవుట్, కార్‌పోర్టికో. భవనం లోపల నేలపై నాణ్యమైన కడప పాలిష్‌రాళ్ళు మరియు స్పార్టెక్స్‌టైల్స్ అమర్చబడినవి. అన్ని ఆధునిక సౌకర్యములతోటి బాడుగకు ఇవ్వబడును

దాని ప్రక్కనే మరొక చిన్నయిల్లు 1 బెడ్‌రూము (బాత్ అటాచ్డ్) డ్రాయింగ్ రూము. కిచెన్ రూం. వరండా కల్గినది బాడుగకు ఇవ్వబడును.

వివరములకు సంప్రదించండి:

న్యూ డీలక్స్ లాడ్జి

టౌన్‌హాలు ఎదురుగా, ట్రంకురోడ్డు, నెల్లూరు.

ఫోన్స్ : ఆఫీసు 6048, రెసి. 5047.


## జనవాణి

(8 వ పేజీకొరవ)

హర్షణీయం. ఆంగ్లేయులతో పోరాడి గెల్చిన చారిత్రక బలం ఇందుకు కారణం కావచ్చు: అనాటి స్థాపకులు కల్గించిన ఉత్తేజం కావచ్చు; సంపాదన కతీతంగా సంపాదకత్వం నెరపే సాంప్రదాయం ప్రేరణకావచ్చు. కారణమేమైనా, దేశ జనజీవన స్రవంతిలో ఒకభాగంగావున్న కాంగ్రెసుపార్టీకి జమీన్‌రైతు బాసటగా నిలువడం ముదావహం. ఈ పత్రిక ప్రత్యక్షరం విడవకుండా చదివే అసంఖ్యాక పాఠకలోకం మీవెనుక వుంది; వారి గుండెనిండా మీరంటే అభిమానం వుంది. ఇంకేమికావాలి మీకు?

తేబూరు — చిర్రనూరుసునీత

*


# VESPA - XE - 85

**Ready for Sale**

C. GURUNATHAIAH
Raja Street,
KAVALI



నెల్లూరులో
మీకు నమ్మకమైన

# N. B. C.

బాల్ బేరింగులకు
సంప్రదించండి.

ఆథరైజ్డు డీలరు:
సాధు నారాయణరావు & కో.,
సంతపేట — ఫోను:3929
నెల్లూరు


## జమీన్‌రైతు చందా

| | |
|---|---|
| సంవత్సర చందా | 50.00 |
| ఆరునెలలకు | 28.00 |

విడిప్రతి: ఒక రూపాయి


నెల్లూరు ప్రజలకు పూర్ణావారి మరో కానుక- పూర్ణా మకుటంలో మరో ఆణిముత్యం!

# హోటల్ మధుర శాకాహార భోజనశాల

పూర్ణా కమర్షియల్ కాంప్లెక్స్ - సుబేదారుపేట, నెల్లూరు

## 21-6-86 శనివారం ప్రారంభం

అతిథి మర్యాదలకు, కొంగ్రొత్త రుచులకు పేరొందిన "పూర్ణా" సంస్థల యాజమాన్యం మరో ప్రయోగంలో తొలిమెట్టు– "మధుర స్వీట్స్" (స్వీట్స్ & కూల్‌డ్రింక్స్) కు నెల్లూరు ప్రజలు అందించిన సహకారం విశిష్టమైన ఆదరణ. మా ప్రగతికి సోపానం, అందుకు మా కృతజ్ఞతలు.

మీరందించిన ధైర్యంతో మలిమెట్టు "హోటల్ మధుర" (శాకాహార భోజనం) ప్రారంభిస్తున్నామని తెలియచేయుటకు సంతసిస్తున్నాము.

మునుపటివలె మీ ఆదరాభిమానములను కోరుతూ—

-హోటల్ మధుర యాజమాన్యం — -"పూర్ణా" యాజమాన్యం

తొలి రోజు అందరూ ఇచ్చేది స్వీట్. - ప్రతిరోజు "పూర్ణా" ఇచ్చేది మధుర స్వీట్.

ప్రతిరోజు ఉ. 7 నుండి రాత్రి 10-30 వరకు వేడి వేడి బాంబేపూరి, సోమాస్, బాసందిపూరి, కేక్స్ స్వీట్స్ & కూల్ డ్రింక్స్ లభించును.

మధుర స్వీట్సులో మీకు ప్రతిరోజు నోరూరించే రకాలు రసబరి, కమల్ భోగ్, మధుర స్పెషల్ బర్ఫీ, పైనాపిల్ బర్ఫీ, మ్యాంగోబర్ఫీ మరియు అనేకరకముల బెంగాల్ స్వీట్స్, కోవా స్వీట్స్, ఘీ స్వీట్స్, సావరీన్ ఎల్లవేళలా లభిస్తాయి.


సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రకాశకుడు నెల్లూరు శ్రీరామమూర్తి, జమీన్‌రైతు ప్రెస్ 17/170. విస్సరాజువారి వీధి, నెల్లూరు–524001